ఇంటింటా సంక్షేమం ..ఊరూరా అభివృద్ధి

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

బి.కొత్తకోట: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తంబళ్లపల్లె నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు, అభివృద్ధి జరగని గ్రామం లేదని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని గుడిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఏ ప్రభుత్వంలోనైనా జరిగాయా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో కాలిబాటలు లేని పల్లెలకు తారురోడ్లు వేయించిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సిఫార్సులతో సంబంధం లేకుండా అర్హులైన అందరికి పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గత, ప్రస్తుత పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. పేదలు ఆర్థికంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలే కాకుండా పైసా ఖర్చు లేకుండా జగనన్న సురక్ష పేరుతో ధ్రువీకరణ పత్రాలను అందించడం ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు. పేదలకు ఆస్పత్రులకు వెళ్లి పరీక్షలు చేసుకునేందుకు ఇబ్బందులు పడకుండా గ్రామాలకే వైద్యులు వెళ్లి పరీక్షించి ఉచితంగా ఔషధాలు అందించే కార్యక్రమంపై ప్రజల్లో మంచి ఆదరణ లభించిందన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్యకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. రూ.6.30 కోట్లతో ఆస్పత్రుల ఆధునీకరణ, వసతుల కల్పన చేశామన్నారు. అనంతరం సర్పంచ్ పి.గిరిజ ఇంటికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ వెంకటరమణారెడ్డికి ఇంటికి వెళ్లి కుమారులు ఆదిశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డిలను పరామర్శించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుడు కొండా సిద్దార్థ, పార్టీ మండల కన్వీనర్ ఎస్.ప్రదీప్‌రెడ్డి, సర్పంచులు వెంకటరమణ, గిరిజ రఘునాథరెడ్డి, మాజీ సర్పంచు చింపిరి అమరనాథ్‌రెడ్డి, కంబాలపల్లె శంకర్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ అయూబ్, కోఆప్షన్ నాసీర్‌వలీ పాల్గొన్నారు.

కార్పెంటర్స్ భవన నిర్మాణానికి రూ. 1.05 లక్షల విరాళం

పీలేరురూరల్ : విజయవాడలో స్టేట్ కార్పెంటర్ వర్కర్ యూనియన్ భవన నిర్మాణానికి పీలేరుకు చెందిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భవన నిర్మాణ కార్మికుల వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో రూ. 1.05 లక్షలు విరాళం అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు రెడ్డిబాబు, కార్యదర్శి అంబికాపతి మాట్లాడుతూ మొత్తం 21 మంది కలసి తమవంతు విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకరాచారి, తిరుమలాచారి, వేణు ఆచారి, వి. బ్రహ్మాచారి పాల్గొన్నారు.

సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోండి

వాల్మీకిపురం: సహకార సంఘం సేవలను ఖాతాదారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు శ్రీధర్‌రాయల్ అన్నారు. శనివారం 70వ అఖిలభారత సహకార సంఘం వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక పీఏసీఎస్ నందు జెండా ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా వ్యవసాయ రుణాలు, బంగారు రుణాలు, తదితర రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నరసింహారెడ్డి, చంద్రశేఖర్, సిబ్బంది కుమార్ రెడ్డి, నరసింహులు, నాయకులు చింతల శివానంద రెడ్డి, కేశవ రెడ్డి, నీళ్ల భాస్కర్, రామక్రిష్ణారెడ్డి, శేఖర, శ్యామ్, రాజేష్, రామ్మోహన, డివి రమణ, షాహెద్ పాల్గొన్నారు.

గ్లోరీ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడిగా జాన్‌బాబు

మదనపల్లె : గ్లోరీ పాస్టర్స్ ఫెలోషిప్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా పాస్టర్ బోనాసి జాన్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లాలోని సంఘ క్రైస్తవ పాస్టర్స్ పాల్గొన్నారు. ఉపాధ్యక్షులుగా పాస్టర్.జాన్‌సీనా, సెక్రటరీగా పాస్టర్.బి.జాన్‌సన్, జాయింట్ సెక్రటరీగా పాస్టర్.సామ్‌సోన్, ట్రెజరర్‌గా జీవారత్నం అలియాస్ నాగరాజు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

కార్యకర్తలే పార్టీకి పునాదులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: ఏ పార్టీకి అయినా కార్యకర్తలే పునాదులు అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని పథకాలు రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు. దళారి వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే వేస్తున్నారన్నారు. గ్రామల్లోకి వెళ్తుంటే ఆయా కుటుంబాలకు చేరిన లబ్ధిని వివరిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి పూర్తి స్థాయి ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష పథకం అమలు చేశారని తెలిపారు. ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఓటరు జాబితాలను పరిశీలించి, ఓటు హక్కు ఉందో లేదో తెలుసుకొని, 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు సహదేవ రెడ్డి, సర్పంచ్ గంగులమ్మ, వైస్ ఎంపిపిలు వెంకట్రమణ, కిరణ్ కుమార్, నాయకులు చింతల ఆనంద రెడ్డి, చింతల శివానంద రెడ్డి, రవినాయక్, కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, శ్రీధర్‌రాయల్, నరసింహులు, సైపుల్లా, చికెన్‌మస్తాన్, రహంతుల్లా, షాహెద్, ఫారుఖ్, లక్ష్మినారాయణ రెడ్డి, ఓరుగంటి రమేష్ పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సమష్టి కృషి అవసరం

కేవీపల్లె : మండలాభివృద్ధికి సమష్టి కృషి అవసరమని ఎంపీపీ ఈశ్వరమ్మ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ గజ్జెల శృతి మాట్లాడుతూ మండలంలో ఉపాధి కూలీలు వలసలు వెళ్లకుండా స్థానికంగా అవసరమైన పనులు కల్పించాలని కోరారు. మండలంలో పలు గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా మండలంలో ఇప్పటి వరకు 1348 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసినట్లు హౌసింగ్ ఏఈ హరిబాబు వివరించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు వెంకటరమణారెడ్డి, హరిబాబు, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకలో ఎంపీ, ఎమ్మెల్యే



సతీష్‌రెడ్డి కుటుంబ సభ్యులతో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : పీలేరు ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి స్థానిక చిత్తూరు రోడ్డు మార్గంలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సతీమణి స్వర్ణలతమ్మ, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శనివారం రాత్రి సతీష్‌రెడ్డి ఇంటికీ చేరుకుని వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, నాయకులు ఉదయకుమార్, షాకీర్, పెద్దోడు, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేలం ద్వారా రూ.8,82,200 ఆదాయం

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లెగ్రామంలో వెలసిన రెడ్డెమ్మకొండలో వివిధ దుకాణాల నిర్వహణ కోసం నిర్వహించిన వేలం ద్వారా రూ. 8,82,200 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ మంజుల తెలిపారు. శనివారం స్థానిక శ్రీ రెడ్డెమ్మకొండ ఆలయంలోని ఈఓ కార్యాలయంలో దేవదాయశాఖ తనిఖీ అధికారి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఆలయానికి వచ్చే వాహనాలపై టోల్గేట్‌లు వసూలు చేసుకొనేందకు గానూ రూ. 4,15,000, ఆలయంలో కొబ్బరికాయలు, పూజాసామగ్రి నిర్వహించుకొనే దుకాణం కోసం రూ. 1,92,000, ఆలయం ముందువైపు టీ, టిఫన్ హోటల్ నిర్వహణ కోసం రూ. 50,600, అమ్మవారికి భక్తులు సమర్పించే వస్త్రాలను సేకరించుకొనేందు కోసం రూ 1,07,900, కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్స్ దుకాణం కొసం రూ, 38,800, ల్యామినేషన్ ఫొటోలు, అమ్మవారి ఫొటోలు, బొమ్మలు దుకాణం కోసం రూ. 77,900 వేలం ద్వారా కాంట్రాక్టర్లు దక్కించుకొన్నారన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

పెద్దతిప్పసముద్రం: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం జరగాలని బీజేపీ జిల్లా సెక్రటరీ మల్లెం శివయ్య, శంకర్ శనివారం పేర్కొన్నారు. రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న వాహనాలపై ప్రధాని ఫొటోను ముద్రించాలని తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులు రెడ్డెప్ప,సోమశేఖర్, నాయక్, గోరంట్ల రమేష్, రాందాస్, శోభమ్మ వినతి పత్రం అందజేరు.

జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడిగా పరుశురాం



పరుశురాంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

పీలేరు రూరల్ : జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడిగా పీలేరుకు చెందిన కోనేటి పరుశురాంను నియమించినట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పరుశురాంను దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే పరుశురాంను వ్యవసాయ సలహామండలి సభ్యుడుగా నియమించినట్లు తెలిపారు. పరుశురాం మాట్లాడుతూ తనకు పదవి కల్పించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు జయరామచంద్రయ్య, వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు చిన్నయల్లప్ప, నాయకులు రమణయ్య, రమణానాయక్, మస్తాన్, రామాంజులురెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు నిమ్మనపల్లె విద్యార్థులు

నిమ్మనపల్లె : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ జిల్లా స్థాయి పోటీల్లో నిమ్మనపల్లె జెడ్పీహైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం అంజద్‌అలీఖాన్, పీడీ భద్రయ్య తెలిపారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు ఆర్.మహిత, టి.రెడ్డిలోకేష్, రామచంద్రాపురం మండలం చిల్లమాకులపల్లెలో జరిగిన టెన్నికాయిట్ పోటీల్లో ప్రతిభ చూపారన్నారు. ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారన్నారు. అదేవిధంగా తొమ్మిదోతరగతి విద్యార్థిని ఎస్.తబుస్సుం ఈనెల 4న తిరుపతిలో జరిగిన అండర్–17 అథ్లెటిక్స్ మీట్‌లో ప్రతిభ చూపిందని, గుంటూరుజిల్లా నరసారావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఈనెల 16న జరిగిన అండర్–14 ఫుట్‌బాల్ పోటీల్లో ఏడోతరగతి విద్యార్థిని బి.ప్రత్యూక్ష ప్రతిభ చూపి విశాఖజిల్లా భీమునిపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' విజయవంతం చేయాలి

తంబళ్లపల్లె: ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ సురేంద్రనాథ్ కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం పీడీ, పీఈటీ, పంచాయితీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. డిసెంబర్ 17వ తేదీ నుంచి జనవరి 26వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు జరుగుతాయన్నారు. సచివాలయ స్థాయి నుంచి మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలలో ఈపోటీలు నిర్వహిస్తారన్నారు. 15 ఏళ్లపైబడిన బాల,బాలికలు ఈ పోటీలలో పాల్గొనవచ్చున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి పాల్గొనే వారి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంఈవో–2 నాగసుబ్బరాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 'ఉపాధి'

ములకలచెరువు: జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తామని ఏపీఓ నారాయణ తెలిపారు. శనివారం ఆయన సిబ్బందితో కలిసి సోంపల్లిలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీలకు కావాల్సినన్ని పనులు కల్పిస్తామన్నారు. బిల్లులు మంజూరులో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతికూలి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రైల్వే ట్రాక్ పరిసరాల్లో మద్యం సేవిస్తే చర్యలు

ములకలచెరువు: గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని ములకలచెరువు , తుమ్మనగుట్ట రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతంలో మద్యం సేవిస్తూ పట్టుబడితే చర్యలు తప్పవని రైల్వే ఏఎస్ఐ శివారెడ్డి హెచ్చరించారు. పుల్కల్ చెరువు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ఆయన శనివారం చుట్టుపక్కల ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే ఆస్తులను నష్టపరిచినా శిక్ష తప్పదన్నారు.

డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే అభినందన



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

మదనపల్లె : మదనపల్లె రెడ్డిసంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన వైఎస్సార్ సీపీ వైద్యవిభాగం అన్నమయ్యజిల్లా అధ్యక్షులు డాక్టర్.ఐ.అనిల్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అభినందించారు. పట్టణంలోని పీఅండ్‌టీ కాలనీలో డాక్టర్.అనిల్‌కుమార్‌రెడ్డి నివాసంలో శుక్రవారం రెడ్డిసంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నూతన కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డికి కమిటీ సభ్యులు అభినందన సభ ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషాను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.అనిల్‌కుమార్‌రెడ్డిని అభినందిస్తూ... రెడ్డిసంక్షేమ సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు.

శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు

తంబళ్లపల్లె: కొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలోని శివలింగానికి శనివారంఉదయం కార్తీకమాసంలో సూర్యోదయం వేళ సూర్యకిరణాలు శివలింగాన్ని తాకాయి. దీంతో గర్భగుడిలో ఎంతో తేజస్సుతో కూడిన వెలుగు నిండుకుంది.

పుట్టిన రోజున కేశాలు దానం

మదనపల్లె సిటీ: కేన్సర్ బాధితుల మోములో చిరునవ్వులు చిందించాలన్న ఆశయంతో శనివారం హెల్పింగ్‌మైండ్స్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పుంగనూరుకు చెందిన ప్రకాష్ రెండవ కుమార్తె జశ్విత తన పుట్టిన రోజు పురస్కరించుకుని కేశాలు దానం చేసింది. తండ్రి ప్రకాష్ స్థానిక బ్లడ్‌బ్యాంకులో రక్తదానం చేశారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల వద్దనున్న హెల్పింగ్‌మైండ్స్ కార్యాలయంలో విద్యార్థులు తమ తల్లిదండులతో వచ్చి కేశాలను అందజేశారు.

సారా విక్రేత అరెస్ట్

నిమ్మనపల్లె : అక్రమంగా సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. శనివారం మండలంలోని బండ్లపై గ్రామం వద్ద స్థానికుడైన మోహన్‌కుమార్(23) సారా విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడిచేసి అదుపులోకి తీసుకున్నామన్నారు. అతడి వద్ద నుంచి 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

కుల గణన చేపట్టాలి

కలికిరి: ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పక్కాగా చేపట్టాలని మాస్టర్ ట్రినర్‌లు ధనుంజయలు, రామ్మోహన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కులగణనపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 27 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో సచివాలయ ఉద్యోగులు ముందుగా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలకు సమాచారం తెలిసేలా చూడాలన్నారు. సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళి సామాజిక, ఆర్థిక, విద్య స్థితి గతులపై తప్పనిసరిగా వివరాలు నమోదు చేయాలన్నారు.

విద్యా సామగ్రి అందజేత

కురబలకోట: మదనపల్లె పట్టణంలోని వెలుగు స్కూల్ నిర్వాహకులు ఉదయ మోహన్ రెడ్డి మండలంలోని బద్దిపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ఆట వస్తువులు శనివారం పంపిణీ చేశారు. హెచ్ఎం గీతాంజలి దాతను అభినందించారు. చదువుల్లోరాణించి సమాజం గర్వించేలా ఎదగాలని ఉదయమోహన్ రెడ్డి విద్యార్థులను కోరారు.

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై సమీక్ష

పెద్దతిప్పసముద్రం: ఈ నెల 20 నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై మండల కేంద్రంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి, ఎంఈఓ–2 గౌస్‌పీర్‌లు పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. 15 ఏళ్ళ వయసు పైబడి క్రికెట్, బాలీబాల్, ఖోఖో, కబడ్డీ, షటిల్ ఆటలపై ఆశక్తి కలిగి ఉన్న వారు వలంటీర్ల ద్వారా సచివాలయంలో వివారలు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొనవచ్చని మండల కోఆర్డిటర్ జవహర్ సూచించారు.